కలెక్టర్‌కు అనంతరావు అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల రెడ్ క్రాస్ ద్వారా గవర్నర్ మెడల్ అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతను రెడ్ క్రాస్ ఎంసీ సభ్యుడు, డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అభినందించారు. రెడ్ క్రాస్ సంస్థను అభివద్ధిలోకి నడిపిస్తున్నందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని అవార్డులు, పదోన్నతులు చేపట్టాలని ఆకాంక్షించారు. జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాకు మరిన్ని అవార్డులు తెచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం అమలు, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో ప్రతిభ కనపరుస్తున్న అనంతరావును కలెక్టర్ అభినందించారు.

సర్పంచులకు నిధుల పంచాయితీ

- ఉత్సవ విగ్రహాలుగా మారామని ఆవేదన
- నిధులూ, విధులూ లేని వైనం
- అధికార పార్టీ ప్రజాప్రతినిధుల్లోనూ అసంతృప్తి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

గ్రామస్థాయిలో రాజ్యాంగ పదవులు అలంకరించిన సర్పంచులకు తమకు పాలనా వ్యవహారాల్లో తగిన ప్రాధాన్యత ఉండడం లేదని వాపోతున్నారు. గత ప్రభుత్వం నియమించిన జన్మభూమి కమిటీలు సర్పంచుల అధికారాలను కాలరాసిన విషయం విదితమే. తాజాగా వాలంటీర్ల జోక్యం మరింత రెట్టింపయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక ప్రక్రియ బాధ్యతలను వాలంటీర్లకు అప్పజెప్పడం ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. మరోవైపు అనేక ప్రాంతాల్లో వాలంటీర్లు అధికార పార్టీకి చెందిన వారే ఉండడంతో సర్పంచులకు చుక్కెదురవుతోంది. దీంతో సర్పంచులు ఇరుకున పడుతున్నారు. ప్రజాప్రతినిధులకు పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఇద్దరూ అధికార పార్టీకి చెందిన వారే కావడంతో రాజీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్థిక సంఘం నిధులు పైన సర్పంచుల అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించడం కూడా ప్రధాన కారణమని తెలుస్తోంది. మొత్తం మీద తమ పదవులు ఉత్సవ విగ్రహాలుగా మారాయని అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతోంది.

అధికార పార్టీలో అసంతప్తి

పంచాయితీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ మద్దతు దారులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ ఎన్నికలకు ముందే జిల్లావ్యాప్తంగా వాలంటీర్ల నియామకం చేపట్టింది. అప్పటికే ఆమె సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియలో వాలంటీర్లు కీలకంగా పని చేశారు.

ఈ నేపథ్యంలో ఏ పనికైనా ప్రజలు కూడా వాలంటీర్లనే సంప్రదిస్తున్నారు. సంక్షేమ పథకాలకైనా సమస్యల పరిష్కారానికైనా, అర్హత సర్టిఫికెట్ల కోసం వారినే ఆశ్రయిస్తున్నారు. మరోవైపు అధికారులు కూడా వాలంటీర్ల సేవలే పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నారు. అలాంటప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న తామెందుకు అని సర్పంచులు వాపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు. కేంద్రం అందించే నిధులను పక్క దారి పట్టిస్తోంది. విధులు, హక్కులను హరిస్తోంది'.. అంటూ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగానే తమ బాధను వెళ్లగక్కుతున్నారు. కొన్ని చోట్ల విపక్ష సర్పంచ్‌లతో కలిసిన అధికార పక్షం వారు సైతం గొంతు కలపడం పరిపాటిగా మారింది.

అలంకారప్రాయంగా సర్పంచ్ పదవి

జిల్లావ్యాప్తంగా 300 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ పదవులు రోజురోజుకి అలంకారప్రాయంగా మారుతున్నాయి. గతంలో తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలు, తాజాగా వాలంటీర్లు నియామకాలు సర్పంచుల అధికారాలను కాలరాస్తున్నాయి అని చెప్పవచ్చు. వాలంటీర్ల నియామకం కోసం నోటిఫికేషన్, ఎంపిక ప్రక్రియ కానీ దశలవారీగా జరిగినప్పటికీ అధికార పార్టీ వారినే నియమించారన్నది బహిరంగ రహస్యం. ఈ ఏడాది మార్చిలో పంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో సర్పంచులు కొలువుదీరారు. కానీ నిధులు లేకపోవడం, అంతా సచివాలయ కార్యాలయాల కనుసన్నల్లో జరగడం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు నిలవడంతో సర్పంచులకు ప్రాధాన్యం తగ్గిపోయింది. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు అందించే ఆర్థిక సంఘం నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ప్రజలు అడుగుతున్న ఏ చిన్న పనీ చేయలేని స్థితిలో ఉండడంతో సర్పంచుల్లో నిర్వేదం పెరుగుతోంది. ప్రజలకు ఏదో చేయ్యాలని ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందితే ఏమిటీ పరిస్థితి అంటూ నిట్టూరుస్తున్నారు. ప్రజల్లో పలుచనైపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక సంస్థల బలోపేతం అంటే ఇదేనా...?

ఎన్నికల ముందు స్థానిక సంస్థలను బలోపేతం చేస్తాం నిధులు మంజూరు చేస్తామంటూ హామీ ఇచ్చి ఇప్పుడు ఒక్కో అధికారాన్ని దూరం చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎంపిటిసి, జెడ్‌పిటిసి పదవులు ఉత్సవ విగ్రహాలన్న వ్యాఖ్యలు ఉండేవి. ఇప్పుడు అదే కోవలోకి సర్పంచులు చేరుతున్నారు. పంచాయతీ ప్రథమ పౌరుడుగా ఆ పదవికి విశేష అధికారాలు ఉండేవి. రాజ్యాంగబద్ధంగా హక్కులు, విధులు, నిధులు ఉండేవి. కానీ ఒక్కొక్కటీ ప్రభుత్వాలు తమ చేతుల్లోకి తీసుకుంటున్నాయి. సర్పంచులకు సమాంతరంగా వ్యవస్థలను తెచ్చిపెట్టి ప్రత్యామ్నాయ పద్ధతుల్లో వారి అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నాయి. దేశ ప్రధాని అయినా, రాష్ట్రానికి సిఎం అయినా గ్రామ పంచాయతీల్లో పర్యటించేటప్పుడు ప్రోటోకాల్ ప్రకారం తొలుత సర్పంచ్‌కు ఆహ్వానం అందించాలి. అందుకే దశాబ్దాలుగా సర్పంచ్ పదవులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వైసిపి విధానాల వల్ల గత ప్రాధాన్యతలు మసకబారుతున్నాయి.

అధికారులు స్పందనలో విధిగా పాల్గొనాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

మండల అధికారులందరూ మండల కేంద్రంలో స్పందన కార్యక్రమంలో విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో స్పందన అర్జీలను స్వీకరించే క్రమంలో డివిజన్, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారుల హాజరును జెసి, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆ దిశలో జిల్లాలో ప్రతి డివిజన్, మండల పరిధిలోని అధికారులు, ఆయా మండలాల ప్రత్యేకాధికారుల ద్వారా నేరుగా ప్రజల నుంచి ఒకే చోట ఉండి అర్జీలను స్వీకరించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ప్రత్యేకాధికారులు ముందస్తుగా మండల అధికారులకి సూచనలు జారీ చేసి, ప్రజలకు తగిన సమాచారం ముం దస్తుగా చేరవేసి, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం చేయ నున్నట్లు తెలియ పరచడం ముఖ్యం అన్నారు. మండల ప్రత్యేక అధి. కారులు మండలాల్లో హాజరై, తదుపరి జిల్లా స్థాయి అధికారి కలెక్టరేట్‌కు హాజరు కావాలని మాధ వీలత తెలిపారు. తహశీల్దార్, మండల అభివద్ధి అధికారి సమన్వయంతో పనిచేయాలని, స్పందనకు హాజరు కానీ అధికారుల ద్వారా వివరణ తీసుకోవాలని ముందస్తుగా పత్రికల ద్వారా ప్రజలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోమవారం స్పందనలో రెవెన్యూ, భూ అక్రమణ సమస్య, వికలాంగుల ధ్రువపత్రం, పెన్షన్, సివిల్ తగాదాలు, కొంతమూరులో చెరువు త్రవ్వకం, తదితర మొత్తం 109 అర్జీలు వచ్చాయి.

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మాధవీలత

చిరు ధాన్యాలతో పోషక విలువలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

2023 అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నేపథ్యంలో అధికారులకు అవగాహన కల్పించడంలో భాగం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో మిల్లెట్స్ ప్రదర్శనను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, నిత్యం మనం తీసుకునే ఆహార అలవాట్లలో చిరు ధాన్యాల వాడకం అలవాటుగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందన్నారు. మన నుంచి మన వారసులు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలనే లక్ష్యంతో ముందుకు చైతన్యం తీసుకురావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ ఏడాదిగా ప్రకటించిన నేపథ్యంలో దేశంలో తొమ్మిది రకాలైన చిరు ధాన్యాలు సాగు చేసేం దుకు లక్ష్యాలను ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో జొన్నల సాగుపై లక్ష్యం ఇచ్చినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ, చిరు ధాన్యాలు యొక్క అవశ్యకతను ఐక్య రాజ్య సమితి గుర్తించి, ఈ ఏడాదిని మిల్లెట్స్ ఏడాదిగా ప్రకటించారని తెలిపారు. ఆరు రకాలైన చిరు ధాన్యాలు కొర్రలు, వరిగలు, సామలు, అరికెలు, ఊదలు, అండు కొర్రలకు రూ.2500 మేర మద్దతు ధర ప్రకటించడం ద్వారా చిరు ధాన్యాలు పండించే రైతులకు భరోసా ఇచ్చినట్టు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన చిరు ధాన్యాలు ప్రదర్శనలో భాగంగా...2023 అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం పూలతో అలంకరించిన ప్రదర్శన, రైతులు చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాల స్టాల్‌లో మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ఆంజనేయులు కుటుంబానికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

మండలంలోని సీతంపేటకు చెందిన కంబాల ఆంజనేయులు కుటుంబ సభ్యులను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత సోమవారం పరామర్శించారు. సీతంపేట మాజీ సర్పంచులు కంబాల రాముడు, నాగమణి దంపతుల కుమారుడైన కంబాల ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం వ్యక్తిగతంగా తమకు, తమ పార్టీకి తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆంజనేయులు వంటి మదుస్వభావిని కోల్పోవడం బాధాకరమని హోమ్ మంత్రి చెప్పారు.

కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి వనిత

ఉపకరణాలతో విద్యార్థులు

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాసిల్దార్ కార్యాలయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు తన కుమారుడు పునీత్ పవన్ పుట్టినరోజును సోమవారం పేద విద్యార్థుల మధ్య జరిపించారు. ఈ సందర్భంగా సుమారు రూ.3 వేల విలువైన పెన్నుల బాక్సులు విద్యార్థులకు అందించారు. జోడాల ఇంట ఏ కార్యక్రమమైనా వద్ధాశ్రమంలో, పేదవారి మధ్య జరుపుకోవడంపై పలువురు ఆయనను అభినందించారు.

ఘనంగా కాటన్ 220వ జయంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

గోదావరి జిల్లాలకు అన్నదాత సర్ ఆర్థర్ కాటన్ 220వ జయంతి సందర్భంగా ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాటన్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కరువు జిల్లాలకు ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి 10 లక్ష ల ఎకరాలకు సాగు నీరందించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన గొప్ప దార్శనికుడు కాటన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్.జైకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పాలిక రాజుబాబు, సహాధ్యక్షుడు బి.లక్ష్మణుడు, ఇతర నాయకులు పిఎస్.శేషు కుమార్, సయ్యద్ బాజీ, సతీష్ కుమార్, శ్రీనివాస రాజు, ఆదిత్య సోమేశ్వర్, వాసుదేవి, ఎస్. వెంకట్రావు, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం గోదావరి జిల్లాలను సస్యశ్యామలంగా మార్చిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. నన్నయ యూనివర్సిటీలో కాటన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాటన్ కషి ఫలితంగానే గోదావరి జిల్లాలు ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందుతున్నాయన్నారు. గోదావరి వాసులు నేడు సుఖశాంతులతో జీవిస్తున్నారంటే ధవళేశ్వరంపై కాటన్ నిర్మించి బ్యారేజియే కారణం అని తెలిపారు. 18 ఏళ్ళకే ఇంజనీర్‌గా పని చేస్తూ విశేష సేవలందించారని, ప్రతికూల పరిస్థితుల్లో కూడా పట్టువదలకుండా బ్యారేజ్ నిర్మాణాన్ని చెపట్టారని చెప్పారు. నేటి తరం విద్యార్థులకు సర్ ఆర్థర్ కాటన్ వంటి మహనీయుని చరిత్రను తెలియజేయాలన్నారు. దీనిలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ కాటన్ దొరను గోదావరి వాసులు దేవునిలా పూజిస్తారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రమణేశ్వరి, ఆచార్య డి.జ్యోతిర్మయి, ఆచార్య వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ యామినీ జ్యోత్స్న, కీర్తిమరీత, డాక్టర్ కిషోర్ పాల్గొన్నారు.



ధవళేశ్వరంలో కాటన్‌కు నివాళి అర్పిస్తున్న సంఘం నాయకులు

లోకేష్‌కు సంఘీభావంగా పాదయాత్ర

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ ఆధ్వర్యాన నగరంలో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక తిలక్ రోడ్డులోని సాయి బాబా ఆలయం దగ్గర నుంచి శ్యామలానగర్‌లోని రామాలయం సెంటర్ వరకూ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ భవానీ మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుప్పం నుంచి జనవరి 27న లోకేష్ తన పాదయాత్ర చేపట్టి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం, నంద్యాల జిల్లాల్లో తన పాదయాత్రను ముగించుకుని ఇప్పటి వరకూ 1,269 కిలోమీటర్లు పాదయాత్రలో నడిచారన్నారు. ఆయన చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,జగన్ పాలనలో పడుతున్న కష్టాలను ఆయనకు ప్రజలు వచ్చి విన్నవిస్తున్నారన్నారు. అనంతరం కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో శ్యామలానగర్ రామాలయం సెంటర్‌లో యువగళం పాదయాత్ర 100 రోజుల కేక్‌కు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, షేక్ సుభాన్, ద్వారా పార్వతి సుందరి, మజ్జి రాంబాబు, నక్కా దేవీవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత, అధికారులు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలు అభివద్ధికి సిఎం వైఎస్.జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడమే అందుకు నిదర్శనమని సర్పంచ్ గోళ్ల దాండియా అన్నారు. సోమవారం మండలంలోని వేళ్లచింతలగూడెం పంచాయతీ పరిధిలో బడిబాట ర్యాలీ, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ గ్రామ సర్పంచ్ గోళ్ళ దండియా, ఎంపిటిసి సనమండ్ర లాజరు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండియా మాట్లాడుతూ ప్రభుత్వం మనబడి, నాడు నేడు, జగనన్న విద్యా కానుక కిట్లు, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అనేక వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వం చేపడుతోందన్నారు. కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే మంచి ర్యాంకులు సాధించారన్నారు. ప్రజలందరూ పిల్లలను అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కె.సాంబమూర్తి, హెచ్‌ఎం ఎన్‌సిహెచ్.రత్నకుమారి, మహిళా పోలీస్ లలిత, ఉపాధ్యాయులు, హిదయతుల్లా, సూర్య చంద్రం, వెంకటేశ్వరరావు, సిఆర్‌పిలు నాగరాజు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం, అంగన్‌శాడీ టీచర్ కమల కుమారి, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, సిబ్బంది

ప్రెస్ క్లబ్ అభివృద్ధికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ అభివద్ధికి రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దొడ్డా విజయభాస్కర్ రూ.10 వేల విరాళాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆర్.పండుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రెస్ క్లబ్ నిర్మాణంలో తన వంతు విరాళంగా అందిస్తున్నట్లు విజయభాస్కర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ప్రెస్ క్లబ్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

లోకేష్‌కు గన్ని అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గుడా మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ లోకేష్‌కు అభినందనలు తెలిపారు. లోకేష్ ఇప్పటి వరకూ 1,269 కిలోమీటర్లు పాదయాత్రలో నడిచారని తెలిపారు. లోకేష్ ఎంతో పరిణితి చెందిన రాజకీయ నాయకుడుగా ఎదుగుతున్నారని గన్ని కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు.

తీపర్రులో విద్యార్థుల పర్యటన

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని తీపర్రు గ్రామంలో సోమవారం తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు వ్యవసాయాన్ని పరిశీలించారు. రైతులు కంటిపూడి సూర్యనారాయణ, సింహాద్రి సత్యనారాయణను కలుసుకుని వ్యవసాయంలో లాభనష్టాలు, మార్కెటింగ్, ప్రకతి వ్యవసాయం, తెగుళ్ల తదితర విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కార్టూ'నిజం'

వీటి కోసం కూడా

ఆలోచించడం మంచిదేమో సార్..!!

డెంగీ నివారణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, నేడు ప్రపంచవ్యాప్తంగా డెంగీ వ్యాధి విస్తరించి ఉన్నదన్నారు. మన జిల్లాలో గత సంవత్సరం 2022 లో 226 డెంగీ కేసులు నమోదైనవని పేర్కొన్నారు. తగు సమయంలో వ్యాధి తీవ్రతను బట్టి ఆయా ప్రాంతలలో తగు నివారణ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మే 16 జాతీయ డెంగీ నివారణ దినోత్సవంలో భాగంగా ప్రజల్లో అవగాహన కోసం ప్రచార కరదీపిక, పోస్టర్‌ను ఆవిష్కరించినట్టు తెలిపారు. డెంగీ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, మున్సిపల్ పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ముందస్తు ప్రణాళికలతో పని చేయాలని ఆదేశించారు. ప్రజలు సామాజిక బాధ్యతగా ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో వాడి పారేసిన ప్లాస్టిక్ తదితర వస్తువులు, నీటి తొట్టెలు, టైర్లు, కొబ్బరి బొండాలు దోమల పెరుగుదలకు ఆవాసాలు కావున వాటిని వారానికి ఒకసారి విధిగా శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ విషయాలను అధికారులు వివిధ సందర్భాలలో ప్రజలకి తెలియ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, జిల్లా మలేరియా అధికారి జి.వీర్రాజు, జిల్లా వైద్య విధాన పర్షిత్ హాస్పిటల్ సమన్వయాధికారి డాక్టర్ ఎం.సనత్ కుమారి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత, అధికారులు

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సోమవారం స్పందన సందర్భంగా 24 మంది వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారని మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు డిప్యూటీ కమిషనర్ పిఎం.సత్య వేణి, ముఖ్య పట్టణ ప్లానింగ్ అధికారి జె.సూరజ్‌కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.పాండురంగారావు, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ, జగన్నకు చెబుదాం 1902కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజల నుంచి పౌర సేవలకు, తాగునీరు, పారిశుధ్యం సమస్యలకు చెందిన అర్జీలు పరిష్కారం వ్యక్తిగతంగా తీసుకోవాలన్నారు. మెరుగైన పౌర సేవలకుసూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ఎర్రవరం ఆర్‌అండ్‌బి రహదారిపై ఆదివారం మోటార్‌బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన యువకుడు ఉండూరు వెంకటరెడ్డి (19) కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత రెండు సంవత్సరాల క్రితం వెంకటరెడ్డి తండ్రి బుల్లబ్బాయి అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుండి ఆ కుటుంబానికి వెంకటరెడ్డి ఓ దుకాణంలో పనిచేసి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. రోడ్డు ప్రమాదంలో వెంకటరెడ్డి మతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. వెంకట్‌ రెడ్డి సోదరి, తల్లి, అమ్మమ్మ అతని సంపాదన మీదే ఆధారపడి జీవిస్తున్నారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సిసి పుటేజీలో దొరికిన దొంగతనానికి పాల్పడిన వ్యక్తి

పట్టుకుంటే రూ.19వేల నజరానా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఘరానా దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఆచూకీ తెలిపిన వారికి రూ పదివేల నజరానా ఇవ్వడం జరుగుతుందని ప్రత్తిపాడు సిఐ కె కిషోర్ బాబు తెలిపారు. సిసి కెమెరా విజువల్స్‌లో ఇవ్వబడిన వ్యక్తి ఈ నెల 11న జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌పై భార్యాభర్తలను తన బుల్లెట్‌తో అనుసరించి వెనక కూర్చున్న భార్య మెడలోని బంగారు గొలుసు, నక్లెస్ లాక్కుని రాజమండ్రి వైపు వెళ్లాడు. దీంతో క్రింద పడ్డ భార్యాభర్తలు గాయాలు పాలయ్యారు. వ్యక్తిని గుర్తించి తమకు సమాచారం అందించిన వారికి రూ.10 వేల నజరానా ఇస్తామ న్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు. సమాచారం తెలిపినవారు 9440796530, 9440796570, 9440796508 నంబర్లకు తెలిపినవారికి బహుమతిని పొందాలని ఆయన కోరారు.

స్పందన అర్జీల నమోదు పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో నమోదు చేస్తున్న స్పందన అర్జీల ఆన్‌లైన్ ప్రక్రియను కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ సోమవారం వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్రతీ ఒక్క దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి వివరాలు సంభందిత సచివాలయ కార్యదర్శికి పంపాలని సూచించారు. ఈ విధానంలో చేస్తున్న ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందుకోసం ఒక ఉద్యోగికి బాధ్యత పెట్టాలని, సంబంధిత సిబ్బంది క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవడం ముఖ్యం అని ఆదేశించారు. వారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, టూరిజం ఆర్‌డి వి.స్వామినాయుడు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

భవానీ శంకర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల హత్యకు గురైన వైసిపి నాయకులు బూరాడ భవానీ శంకర్ కుటుంబ సభ్యులను గుడా మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సోమవారం పరామర్శించారు. సంజీవ నగర్‌లోని భవానీ శంకర్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవానీ శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భవానీ శంకర్ భార్య, మాజీ కార్పొరేటర్ బూరాడ కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గన్ని వెంట టిడిపి నాయకులు మరుకుర్తి రవియాదవ్, మాజీ కార్పొరేటర్ గగర పార్వతి, గగర మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపళ్ల న్యూకాలనీ సమీపంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు సోసైటీ చైర్మన్ నెక్కంటి వెంకటాయుడు, సర్పంచ్ ఏడిద సత్యశ్రీమూర్తిప్రసాద్, వైసిపి గ్రామ అధ్యక్షుడు గొడవర్తి వెంకటేష్ సోమవారం భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ రూ.13 లక్షలతో దీన్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రీస్కూల్ నిర్వహించేలా నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు నెక్కంటి పరిమళాదేవి, నాయకులు నెక్కంటి సూర్యప్రకాష్, మేడపరపు లక్ష్మణరావు, కంచర్ల గంగారావు, దొడ్డ సుబ్బారావు, దొడ్డ నాగమణి, పితాని గోపి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌ఐ సెట్‌లో వాసుకి ప్రతిభ

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురుకు చెందిన డాక్టర్ ధూళిపూడి వెంకటసత్యవాసుకి (ఐఎన్ఐసెట్-2023లో 472వ ర్యాంకు సాధించిందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ నెల 13న ఈ ఫలితాలు వెల్లడయ్యాయి. ఇటీవల జరిగిన నీట్ పిజి పరీక్షలో జాతీయ స్థాయిలో 2083వ ర్యాంకును సాధించిందన్నారు. విశాఖపట్నం గాయత్రి వైద్య కళాశాలలో ఆమె ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ఆమె న్యూరో శస్త్రచికిత్సలో ఈ రెండు ర్యాంకులు సాధించడం గమనార్హం. తండ్రి, దీప్తి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు డివిఎస్.సత్యనారాయణ ప్రోత్సాహంతోనే ఈ ర్యాంకులు సాధించామని వాసుకి తెలిపింది. ఆమె తల్లి భ్రమరాంబ మామిడికుదురు మండలం లూటుకుర్రు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుకిని పలువురు అభినందించారు.

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మండపేట

మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సమక్షంలో పట్టణానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న పాలనపట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిలర్ చిట్టూరి సతీష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వరకు భాస్కర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. బిఎ ఎకనామిక్స్, బీకాం జనరల్, బిఎస్‌సి మ్యాథమెటిక్స్, బిఎస్‌సి ఫిజిక్స్, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్‌సి జువాలజీ, బిఎస్‌సి బోటనీ కోర్సులు చేసేందుకు విద్యార్థులు ఇంటర్మీడియట్ లేదా సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ నెల 16 నుండి 29 వరకు దరఖాస్తు ఫారములు రూ.20 చెల్లించి పొందాలని, పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 30వ తేదీ లోపు ఇవ్వాలన్నారు. అతి తక్కువ ఫీజుతో సెంట్రల్ యూనివర్శిటీ డిగ్రీ పొందవచ్చన్నారు. జూలై మొదటి లేదా రెండో వారంలో విద్యార్థులకు అడ్మిషన్ల కౌన్సిలింగ్ ఉంటుందని, జూలై 17వ తేదీన తరగతులు ప్రారంభం పుతాయన్నారు.

శిక్షణలో పాల్గొన్న హెచ్‌ఎంలు

సిబిఎస్ఇ సిలబస్‌పై హెచ్ఎంలకు శిక్షణ

యానాం నియోజకవర్గ పరిధిలోని 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని ప్రభుత్వ హై స్కూల్ లలో సిబిఎస్ఇ సిలబస్ అమలు చేసిన నేపథ్యంలో సోమవారం స్థానిక బిఆర్ సి హాలులో ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలల హెచ్‌ఎం లకు వెబ్ నార్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు. శిక్షణలో ఎనిమిది ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు పాల్గొన్నారన్నారు.

డిసిఎల్‌ను బదిలీ చేయాలి

పేపర్ మిల్ యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారంటూ కలెక్టర్‌కు ఎఐటియుసి ఫిర్యాదు

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఆంధ్ర పేపర్ లిమిటెడ్ పరిశ్రమ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకుండా యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహ రిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డిసిఎల్) వెంటనే బదిలీ చేయాలని అతని అక్రమాలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, కె.బాదరకంబర తదితర నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ ఆంధ్ర పేపర్ మిల్ పాత గుర్తింపు సంఘం కాల పరిమితి 2019 డిసెంబర్‌తో ముగిసి పోయింద న్నారు. కాకినాడ డిసిఎల్ 2020 ఫిబ్రవరి లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి చారని మధు అన్నారు. ఓటర్ లిస్టు కూడా జారీ చేశారని అయితే కోవిడ్ కారణంతో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడిందన్నారు. ఈ సందర్భంగా పాత గుర్తింపు సంఘం హైకోర్టులో ఎన్నికలు నిలుపుదల కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసిందని కోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకపోయినా దాదాపు మూడు సంవత్సరాలు జిల్లా కార్మిక శాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించకుండా యాజమాన్యానికి పాత గుర్తింపు సంఘానికి వత్తాసు పలుకుతున్నారని మధు కలెక్టర్ వివరించారు. కోర్టులో కేసు వేసిన సంఘమే 2023 మార్చి నెలలో కేసు విత్ డ్రా చేసుకున్న యాజమాన్యానికి తొత్తుగా ఉన్న డిసిఎల్ ఎన్నికలు జరుపకుండా ఏదో ఒంటి సాకుతో కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఎనిమిది కార్మిక సంఘాలు పలుమార్లు కాకినాడ డిసిఎల్ కార్యాలయంలో సమావేశంలో కూర్చున్న ఏదో వంకతో వాయిదా వేస్తున్నారని డిసిఎల్ వైఖరి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా ఉందని మధు తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ పరిధిలో పనిచేస్తున్న డిసిఎల్ కాబట్టి ముందుగా ఆమెకు వినతిపత్రం ఇస్తున్నామని, అనంతరం కార్మిక శాఖ కమిషనర్ కలిసి ఆందోళన చేపడతామని మధు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆగ్రహం...

మధు చెప్పిన విషయాన్ని పూర్తిగా విన్న జిల్లా కలెక్టర్ డిసిఎల్ ను పిలవాలనే ఆయన రాకపోవడంతో ఎసిఎల్ వచ్చారు. ఏది మీ డిసిఎల్ అని అడిగితే ఆమె బదులిస్తూ కోర్టుకెళ్లారని చెప్పారు. జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యి సాయంత్రం కల్లా నా ఛాంబర్‌కి రావాలని పేపర్‌మిల్ విషయం చర్చించాలని లేకుంటే మెమో జారీ చేస్తాని కలెక్టర్ హెచ్చరిక ఇచ్చారు.

స్పందనలో డిసిఎల్ మీద ఫిర్యాదు చేస్తున్న తాటిపాక మధు

స్పందించారని సత్యశ్రీ, నూక రాజులు తెలిపారు.

కొమరగిరి లేఅవుట్లో ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - కాకినాడ, యు.కొత్తపల్లి

యు కొత్తపల్లి మండలం కొమరగిరి లేఅవుట్‌లో కొమరగిరి గ్రామ పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని గ్రామ మహిళలు జిల్లా కలెక్టర్ కృతికి శుక్లాను కోరారు. గ్రామ సర్పంచ్ దాక్టర్ కండిపల్లి సత్యశ్రీ, మాజీ ఎంపిటిసి కండిపల్లి నూకరాజుల ఆధ్వర్యంలో మహిళలు కలెక్టరేట్ చేరుకుని కలెక్టర్ కృతికా శుక్లా వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నకాలనీ పేరిట కొమరగిరి గ్రామానికి చేర్చి సుమారు 350 ఎకరాలు లేఅవుట్ ఏర్పాటు చేసి 50వేల మంది కాకినాడ నగరానికి చెందిన పేద ప్రజలకు ఇంటి స్థలాలు మంజూరు చేశారని తెలిపారు. తమ గ్రామానికి సుమారు 287 మందికి అక్కడ ఇంటి స్థలాలు మంజూరు కాగా వారిలో 150మందికి మాత్రమే ఇచ్చారని మిగిలిన లబ్దిదారులకు ఇప్పటికీ స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ సుందిస్తూ స్థలాలు మెరక చేసి ఇస్తామన్నారని, ముందు స్థలాలు చూపిన తర్వాత చదును చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా

భూమిని అప్పగించండి

చంపేందుకు ప్రయత్నిస్తున్నారు రక్షణ కల్పించండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సొంత భూమిని కాపాడుకోవడం కోసం అందరు చుట్టూ తిరిగిన న్యాయం చేయడం లేదని, మా భూమిని మాకు అప్పగించాలని అంటూ వేడుకుంటున్న ఆది మా భూమి కాదు. ఇక్కడికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని, మాకు మీరే న్యాయం చేయాలంటూ సోమవారం స్పందనలో కాకినాడకు చెందిన పాల్తీడీ సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ నగర్ లో మూడువేల చదరపు గజాల స్థలాన్ని పూర్వపర అస్తి కాపాడుకుంటూ, 1962 లోనే రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆస్తి పన్ను కట్టుకుంటూ వస్తున్నామని, అయితే కబ్జదారులు 2023 లో కాకినాడ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి భూమిని లాక్కు నేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, ఇది సివిల్ సమస్యని తహశీల్దార్ వద్ద పరిష్కరించుకోవాలని చెబితే అక్కడ కూడా వెళితే ఇది మీ భూమి కాదని అంటున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఎప్పటినుంచో స్థలానికి పన్నులు కట్టుకుంటూ కాపాడుకుంటూ వస్తున్నామని, అక్కడికి వస్తే తప్పుడు కేసులు పెట్టించి చంపేస్తామనిక మమ్మని అనుచరులు భయపెడుతున్నారన్నారు. స్పందన రెండోసారి ఫిర్యాదు చేస్తున్నామని, న్యాయం చేయాలని, లేకపోతే మాకు పరిష్కారమన్నారు.

అందరూ మెచ్చేలా సేవలందిస్తా...

టిడిపి ప్రత్తిపాడు ఇన్‌ఛార్జ్ సత్య ప్రభ

ప్రజాశక్తి - అన్నవరం

ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు, అక్కా, చెల్లెళ్ళకు, రాజా అభిమానులకు, ప్రజలకు తన భర్త, మీ అభిమాన నేత, దివంగత నేత వరుపుల రాజా హఠాన్మరణంతో ఆయన ఆశయ సాధన కోసమే మీ ముందుకు వస్తున్నానని ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ అన్నారు. సోమవారం సత్యప్రభ పెద్ద సంకలపూడి నియోజకవర్గంలోని పలు గ్రామాలు మీదుగా రాలీగా ప్రత్తిపాడు హైవే మీదుగా అభిమానులు అన్నవరం చేరుకున్నారు. తొలి పావంచాలి వద్ద సత్యదేవుని దర్శించుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యప్రభ అభిమానులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై మీ అందరి సూచనలు, సలహాలు తీసుకుని దివంగత నేత రాజా పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తానన్నారు. అందరూ మెచ్చే సేవలందిస్తానని నన్ను ఆశీర్వదించండి కోరారు. ముందుగా సత్యప్రభ పెద్ద శంకర్లపూడిలోని రాజా స్వగృహంలో తొలుతగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రజాక్షేత్రంలోకి భారీ ర్యాలీ చేపట్టారు.

అన్నవరంలో మాట్లాడుతున్న వరుపుల సత్యప్రభ

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి కావడంతో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ స్థానికంగా గల ఎన్టీఆర్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ముదునూరి మురళీ కృష్ణంరాజు, పర్వత సురేష్, యాళ్ల జగదీష్, జల్లిగంపల ప్రభాకరరావు, బుద్ధరాజు గోపీరాజు, వెన్నా శివ, కీర్తి సుభాష్, బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు, బద్ది రామకృష్ణ, కొమ్ముల కన్నబాబు, అధిక సంఖ్యలో అన్నవరం టిడిపి నాయకులు ఎస్ మధుబాబు ఎం నరసయ్య జ శ్రీనివాసు కె లోవ దొర బి సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన రాజప్ప ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు ఇంటి వద్ద నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు,టిడిపి నాయకులు రంది సత్యనారాయణ, కొత్తెం వెంకట శ్రీనివాసరావు, తూతిక రాజు,ఎలిశెట్టి నాని,కొరిపూరి రాజు, మొయిళ్ళ కృష్ణమూర్తి, గోపాలకృష్ణ, అరవింద కుమార్,నూనే రామారావు,కందుల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్ :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ సిటీ నియోజకవర్గం మెయిన్ రోడ్ టౌన్ హాల్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు నగరంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, బచ్చుశేఖర్, అమన్ జైన్, నసింహదేవ్ విశ్వనాథం, గదుల సాయిబాబా, వంతాడు రాజు, ఒమ్మి బాలాజీ, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్న, గుజ్జు లక్ష్మణరావు, గారి శివరామకృష్ణ, ఎండి అన్సర్, జిలాని, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దాపురంలో ఎంఎల్ఎ చినరాజప్ప ఆధ్వర్యంలో పాదయాత్ర

ఆదిత్యలో ప్రశాంతంగా

ఎపిఇఎపి సెట్ పరీక్ష

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మొదటి రోజు ఎపిఇఎపి సెట్-2023పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని క్యాంపస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నుంచి 19-5-2019 శుక్రవారం వరకు ఎంపిసి, ద్రీమ్, బై.పి.సి 22, 23 తేదీల్లో ఉదయం మధ్యాహ్నం జరిగే ఆన్ లైన్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, ఏ ఇబ్బంది కలుగకుండా సిస్టమ్ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం జరిగిన ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌లో 170మందికి గాను 164మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 150మందికి గాను 145మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 90గాను 82మంది హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం పరీక్షకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌లో 170 మందికి గాను 165మంది ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 150 కి గాను142మంది ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల 90 గాను86మంది హాజరైనట్లు తెలిపారు. బెస్ట్ సెంటర్ అడ్మిన్ గా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ఎం.రాజబాబు,, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు టి.శ్రీనివాసులు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు వీర ప్రసాద్‌లు పర్యవేక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డోలా సంజయ్, ఆదిరెడ్డి రమేష్‌లు ఆధ్వర్యంలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

హిజ్రాలకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న కలెక్టర్ కృతిక

హిజ్రాలకు గుర్తింపు కార్డుల అందజేత

ప్రజాశక్తి - కాకినాడ

సోమవారం ఉదయం స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కృతికా శుక్లా ఎనిమిది మంది హిజ్రాలకులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ గుర్తింపు కార్డులను ఉపయోగించి హిజ్రాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు రైస్ కార్డు, పింఛను, బస్సు టికెట్లో రాయితీ, ఇంటి స్థలం మొదలైన వాటి లబ్ది పొందుటకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హెచ్‌ఎంలను, అధికారులను కాకినాడ ఉప విద్యాశాఖాధికారి దాసిరెడ్డి వెంకట్రావు ఆదేశించారు. పెద్ద బ్రహ్మదేవం జెడ్‌పి హై స్కూల్ లో చేపడుతున్న నాడు నేడు పనులను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైస్కూల్లో నిర్మాణంలో ఐదు తరగతి గదుల్లో ఒక తరగతి గది పూర్తి కావడం మరో రెండు గదులు నిర్మాణంలో ఉండడం గుర్తించారు .మిగతా అదనపు తరగతి గదులు పూర్తి చేయాలని ప్రభుత్వం మే31 నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని ఆదేశించారు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలని సిఎస్‌సి సైట్‌లో పిడిఎఫ్ రూపంలో డౌన్లోడ్ చేసుకుని చూడడానికి రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది అని తెలిపారు. ఎంఇఒ వై శివరామకృష్ణయ్య, హెచ్‌ఎం డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వెండి శంఖచక్రాలు అధికారులకు అందజేస్తున్న దాతలు

సత్య దేవునికి శంఖు చక్రాల అందజేత

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామికి దాతలు ఇద్దరు వెండి శంఖచక్రాలు బహూకరించారు. సోమవారం రామచంద్రపురం చెందిన బొద్దు శ్రీరామ్ సతీష్ మరియు మురారి చెందిన కాకర్ల శ్రీకాంత్ బేబీ చెక్కపై ఆరు కేజీలు వెండి తో తాపడం చేయించిన శంఖు చక్రాలు దేవస్థానం అధికారులకు అందజేశారు. వీటిని స్వామి నిత్య కళ్యాణం, గ్రామోత్సవ సేవలకు వినియోగించాలని దాతలు కోరారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ర్యాలీలో స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ర్యాలి బ్రాంచ్ మదీనాలో విద్యార్థులకు నాలుగు రోజులు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె కార్యదర్శి వలియార్, ఎస్ఐఒ రాష్ట్ర కార్యదర్శి జియావుర్ రెహ్మాన్, కన్వీనర్ సమీర్, ఎంపిజె కోనసీమ అధ్యక్షులు ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- ఐ.పోలవరం

జి.వేమవరం పంచాయతీ పరిధిలో ఉన్న చిన్నకొడప, పెద్దకొడప గ్రామ ప్రజలకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కుంచే చినబాబు సోమవారం స్పందనలో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందించారు. చినబాబు మాట్లాడుతూ రెండు గ్రామాల్లో ఓటర్లు నాలుగు కిలోమీటర్ల నడిచి వెళ్లి జి.వేమవరం హైస్కూల్లో ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. హైస్కూల్ వద్దకు బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటంతో దళితులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు.

మోటూరి దంపతుల మానవత్వం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం చిందాడగరువు ఎంపిటిసి సభ్యులు మోటూరి కనకదుర్గ, వెంకటేశ్వరరావు దంపతులు కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి స్పందనకు వచ్చిన వారి దాహార్తిని తీర్చారు. మానవత్వాన్ని చాటుకున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు లింగోలు పండు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రం వద్ద ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. మోటూరి దంపతులు సొంత ఖర్చులతో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కొప్పుల నాగమానస, పసన బుజ్జి, ఎఎస్‌ఐ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రజలకు తాగునీటి అందించే విషయంలో ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. సోమ వారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా జలజీవన్ మిషన్ ద్వారా వివిధ గ్రామాల్లో ట్యాంకులు నిర్మించి ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు. పెనుమర్రులో సుమారు రూ.59 లక్షలతో, పి వెంకటాపురంలో రూ.56 లక్షలతో, నేమం గ్రామ ఎస్‌సి పేటలో రూ.54 లక్షలతో జల్ జీవన్ మిషన్ లో నూతనంగా నిర్మించబోయే వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపనలు

తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు

చేసామని అన్నారు. రేపూరులో రూ.24.లక్షలతో శ్మశానవాటికకు సీసీ రోడ్డునిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తీరు మారకపోతే జరిమానా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచకుండా చెత్తను, వ్యర్థాలను పోగులు స్థలాల్లో వేసే ప్రజల తీరు మారకపోతే తగిన చర్యలు తప్పవని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి. మహేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన కాకినాడ గాంధీనగర్ 38వ డివిజన్ ప్రాంతంలో ఖాళీ స్థలాల పరిశుభ్రత పై స్పెషల్ డ్రైవ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో చెత్తను వేయడం వల్ల అవి డంపింగ్ యార్డుల మారి అక్కడ పందులు, కుక్కలు చేరి అపరిశుభ్ర వాతావరణం కలిగిస్తున్నా యన్నారు. స్థానికులు కూడా అనేక రోగాల బారిన పడాల్సి వస్తోందన్నారు. ప్రజారోగ్య నికి భంగకరంగా మారే అవకాశం ఉన్న 765 స్థలాలను ఇప్పటికే గుర్తించి వాటిని పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. 40 మంది కార్మికులను ఓ వాహనాన్ని ఇందుకోసం ఏర్పాటు చేశామన్నారు. వారం రోజుల లోపే లోపు ఆయా స్థలాలను పరిశుభ్ర పరచకపోతే స్థలాలను పరిశుభ్రం చేయనున్నామన్నారు. శుభ్రం చేసిన స్థలంలో మళ్లీ చెత్త వేస్తే వారికీ జరిమానాలు విధించి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. పరిశుభ్రం చేసేందుకు అయ్యే ఖర్చును కూడా వారి నుండి వసూలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి. మల్లవరం హైస్కూల్లో 1997 - 98లో పదో తరగతి పూర్తిచేసిన ఆ విద్యార్థులు 25 ఏళ్ల తరువాత సోమవారం పాఠశాలలో ఆత్మీయ వేదిక ద్వారా కలుసుకున్నారు. అప్పటి హెచ్.ఎం. ఐప్పటి విశ్రాంత ఎంఇఒ బండి సత్యనారాయణ, డి. అబ్బాయి మాస్టారు, సారథి, వెంకటేశ్వర, వంద్రరెలి, ప్రస్తుత హెచ్‌ఎం మోకా ఉమా తదితర ఉపాధ్యాయులను దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు బండి సత్యనారాయణ, అబ్బాయి మాస్టారు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులు ఉపాధ్యాయులకు ఇచ్చిన గౌరవాన్ని, పి. మల్లవరం ప్రజల ఆదరణ మరిచి పోలేమని అన్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండి ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉండడంతో బండి సత్యనారాయణ మాస్టారు 5 సబ్జెక్టులు చెప్పడాన్ని నేటికీ మరువలేకున్నామని విద్యార్థులంతా ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ వల్లే నేడు ఉన్నతంగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారగాలిగామని పూర్వ విద్యార్థు లంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు వస్త్ర దానం చేశారు. స్నేహితులందరూ రోజంతా పాఠశాలలో ఆటపాటలతో, తాము చదువుకున్న పాఠశాలను వారి పిల్లలకు చూపించారు.

నేడు కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశం

కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నూతన వేతన ఒప్పందం కోసం ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం తదితర ప్రాంతాల్లో వున్న రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న జట్టు కార్మికులకు నూతన వేతన ఒప్పందం చేయాలంటూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బోనస్, సర్వీసు గ్రాట్యుటీ తదితర కార్మిక చట్టాలు అమలు చేయాలని, జట్టు కార్మికులకు నూతన వేతన ఒప్పందాన్ని జరిపించాలని నినదించారు. అనంతరం స్పందనలో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న వేలాది మంది జట్టు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదన్నారు. తక్షణమే యాజమాన్యాలతో లేబర్ అధికారులు సంప్రదింపులు జరిపి నూతన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకర్, కె.రాంబాబు, ఎస్.గంగరాజు, కె.సత్తిబాబు, జి.సూరిబాబు, నాగేశ్వరరావు, కె.సోమరాజు పాల్గొన్నారు.

ఎపిఐగా రాజబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల ఉపాధి హామీ పథకం ఎపిఒ గా రాజబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఉప్పాడ కొత్తపల్లి మండల ఎపిఒ పనిచేస్తూ ఆయన బదిలీపై పెద్దాపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

డాక్యుమెంట్లు పడిపోయినవి

వంక మంగాయమ్మ, భర్త: (లేట్) వీర్రాజు, రాజారత్నం థియేటర్ 5వ వీధి, శ్రీనగర్ కాలనీ, డో.నెం. 4-19-75సి, మండపేట, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అనువారు వారి ఆస్తి తాలూకా దస్తావేజు నెం. 2267/2004ను ఇంటి నుండి జిరాక్సు సెంటరు స్థానిక కలువపువ్వు సెంటరుకు మోటారు సైకిల్‌పై వెళ్తున్న సమయంలో దారి మధ్యలో పోగొట్టుకున్నారు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో పై అడ్రసు నందు గాని, మొబైల్ నెం. 85228 29666కు గాని తెలియపరచగలరు.

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 1014 of 2022
Between :
CANARA BANK, Nagamallithota, Kakinada rep. by its Authorized Attorney ...Plaintiff
and
KUKKALA NAGA RAJU and ANOTHER ...Defendant
To,
D2 : Kukkala Sri Rama Raju S/o. Simhadri Appanna, Aged 44 Yrs. D.No. 1-148/1, Srinivasa Nagar, Indrapalem, Kakinada.
In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on 26-06-2023 at 10-30 am. Otherwise the matter will be disposed off in your absence.
G.S.M.N. SWAMY, B.Com, B.L
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397